సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
శుక్రవారం 22 మార్చి 2024
పేజీలు : 8

# ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(మార్చి21)ః గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను కూలీల సంఖ్యను పెంచుతూ పనులు వేగవంతం చేయాలనీ, ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సిసి రోడ్లకు సంబంధించి, లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉన్న గ్రామాలపై దృష్టి సారించి పనులు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అన్ని మండలాల్లో అంచనా ప్రకారం ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి 100 శాతం పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిగతా 2లో

## మల్కాజిగిరి కాంగ్రెస్ ఎం.పీ అభ్యర్థిగా

# పట్నం సునీత మహేందర్ రెడ్డి

- ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం
- మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే
- సీఎం రేవంత్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి, 21): మల్కాజిగిరి కాంగ్రెస్ పార్ల మెంట్ అభ్యర్థిగా పట్నం సునీత మహేం దర్ రెడ్డి పేరు ఖరారైంది. గురు వారం సాయంత్రం ఈ మేరకు కాంగ్రెస్ అధి ష్టానం సునీతా రెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రక టించింది. దీనితో ఇన్నాళ్ళుగా నెలకొన్న ఉత్కంఠకు తెర విడి పోయింది. ఈ నేప ద్యంలో సీఎం రేవంత్ రెడ్డి హైద రాబాద్ లోని తన నివాసంలో మల్కాజిగిరి లోని కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమా వేశమ య్యారు. గత ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తనను ఎంపీగా మిగతా 2లో

## టిమ్స్ నిర్మాణ పనులు

# వేగవంతంగా పూర్తి చేయండి

**అధికారులకు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు ఆదేశం**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 21) : కొత్తపేటలో నిర్మిస్తున్న టీమ్స్ హాస్పిటల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృతఎత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కొత్తపేటలో నిర్మిస్తున్న టీమ్స్ హాస్పిటల్, మహేశ్వరం మెడికల్ కాలేజీ పనులకు సంబంధించి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి సమావేశం నిర్వహించారు. మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రతిపాదనలు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో మిగతా 3లో

## అనుమానాస్పద లావాదేవీలపై...

# దృష్టి సారించండి

**- బ్యాంకర్లతో సమావేశంలో కలెక్టర్ శశాంక ఆదేశం**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 21) : భారత ఎన్నికల సంఘం పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 16న వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని, జూన్ 6వ తేదీ వరకు ఇది అమలులో ఉంటుందని, అనుమానాస్పద లావాదేవీలను మిగతా 2లో



# నీటి బొట్టు - ఒడిసి పట్టు...

- నేడే ప్రపంచ జల దినోత్సవం
- నీటి బొట్టును వృధా కాకుండా వాడుకుందాం
- మేడ్చల్ జిల్లా భూగర్భ జల వనరుల శాఖ అధికారిణి...రేవతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 21)ః జలం మన బలం, జలం మన గళం, మొత్తానికి నీరు ప్రజల ప్రాణాధారం. జలం లేకుంటే జీవం లేదు. అంతటి ప్రాముఖ్యముంది నీటికి... ఇప్పుడిదంతా ఎందుకు అంటే ఈ రోజు మార్చి 22 - ప్రపంచ జల దినోత్సవం (వరల్డ్ వాటర్ డే). 1993 నుంచి ప్రతి ఏటా మార్చి 22న, ఈ దినోత్సవం జరుపుకుంటున్నాం, మిగతా 2లో

## నెగ్గిన బీజేఎంసీ

# అవిశ్వాస తీర్మానం

- పదవిని కోల్పోయిన మేయర్ బుర్ర మహేందర్గౌడ్
- నెగ్గిన వర్గం బీజేపీలోకి వెళ్తారా, కాంగ్రెస్‌లోకి వెళ్తారా అనే అనుమానాలు రేకెత్తుతున్న వైనం



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 21) : భారతీయ జనతా పార్టీ అండతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్గౌడ్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి వర్గం నెగ్గింది. రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ అవిశ్వాస తీర్మానం ఓటింగ్‌కు వచ్చింది. కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్గౌడ్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై గురువారం ఓటింగ్ నిర్వహించడంతో ఆయనకు వ్యతిరేకంగా మిగతా 2లో

## నెగ్గిన బీజేఎంసీ

# అవిశ్వాస తీర్మానం



**మొదటిపేజీ తరువాయి...** 16 మంది కార్పొరేటర్లు మద్దతు తెలిపారు. దీంతో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తన పదవిని కోల్పోయారు. మేయర్‌తో పాటు ఆయన వర్గం కార్పొరేటర్లు ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. ఇప్పటికే మేయర్ మహేందర్‌గౌడ్ తన కార్పొరేటర్లు, అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం మేయర్ పదవి కోల్పోవడంతో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి తాత్కలిక మేయర్‌గా వ్యవహరించనున్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో తాత్కాలిక మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి మేయర్‌ను ఎన్నుకోనున్నారు. మేయర్‌గా ఇప్పటికే లత ప్రేమ్‌గౌడ్‌కు కార్పొరేటర్లంతా మద్దతు పలకడం తెలిసిందే. ఈ సమావేశానికి మేయర్‌తో పాటు మేయర్ అనుకూల కార్పొరేటర్లు సమావేశానికి హాజరు కాలేదు. కాగా ఈ 16 మంది కార్పొరేటర్లకు రాజేంద్రనగర్ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సైతం శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏ పార్టీలో ఎవరు చేరుతారనేది మరో ప్రశ్నార్థకంగా మారింది. అవిశ్వాస తీర్మానంలో కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, లతా ప్రేమ్‌గౌడ్, తలారి చంద్రశేఖర్, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, షాపురం శ్రీనాథ్‌రెడ్డి, పుష్ప శ్రీనివాస్‌రెడ్డి, అనిత వెంకటేష్, మాలతీ నాగరాజు, సయ్యద్ ఆసియా ఖాజా, అస్లాంబిన్, నాగుల స్రవంతి నరేందర్, నిఖిలా సంగారెడ్డి, బుర్ర భూపాల్‌గౌడ్, ప్రశాంత్‌నాయక్, ముద్దం రాములు హాజరయ్యారు. మేయర్ మహేందర్‌గౌడ్ వర్గం గోకరి సురేష్‌గౌడ్, పాపయ్య యాదవ్, బుర్ర సాగర్‌గౌడ్, తలారి పద్మావతి పాండులు అవిశ్వాస తీర్మానానికి గైర్హాజరయ్యారు.

## అనుమానాస్పద లావాదేవీలపై...

# దృష్టి సారించండి

**మొదటిపేజీ తరువాయి...** బ్యాంకర్లు గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం సమీకృతఎత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక జిల్లా స్థాయి బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... లక్ష రూపాయలకు పైగా డబ్బుల లావాదేవీలు జరిపితే ఖచ్చితంగా వివరాలు తెలియజేయాలని అన్నారు. జిల్లాలో ఏటీఎంల్లో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఏజెన్సీలు పెద్ద మొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈఓ నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలని అన్నారు. లాకర్స్ లో గోల్డ్ ను పర్యవేక్షించి, క్యాష్ జనరేట్ చేయడానికి క్యూఆర్ కోడ్ ను ఉపయోగించాలని, వెహికిల్ నంబర్ లను తనిఖీ చేయాలని వివరించారు. అలాగే ప్రతి రోజూ క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల ఖర్చుల వివరులు కొత్త ఖాతాను తెరవలసీ ఉంటుందని సూచించారు. ఎన్నికలలో విధులు నిర్వహించుటకు బ్యాంకులలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు ఎపిక్ కార్డు వివరాలతో పూర్తి సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఎల్డీఎం కుసుమ, వివిధ బబ్యాంక్లు ప్రతినిధులు, ఎలక్షన్ సూపర్డెంట్ సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ఇప్పటి వరకు పూర్తి అయిన వాటికీ ఎఫ్ టి ఓ తప్పని సరిగా జనరేట్ చేయాలనీ, ఏ మండలం లో ఏ తేది వరకు ఎఫ్ టి ఓ జనరేట్ అయినది , ఇంకా చేయాల్సినవి ఎన్ని ఉన్నవి చెక్ చేసుకొని ఆ మండలాల టి ఏ లందరూ ప్రణాళిక ప్రకారం ఎఫ్ టిఓ జనరేట్ అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్సులో డిఆర్‌డిఎ శ్రీనివాసులు,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# నీటి బొట్టు - ఒడిసి పట్టు...

**మొదటిపేజీ తరువాయి...** ఎంతో ప్రాముఖ్యం ఉన్న ఈ నీటి లభ్యత ప్రపంచవ్యాప్తంగా ఒకేలా లేదు. చాలా చోట్ల కనీసం తాగడానికి కూడా నీరు దొరక్క ప్రజలు అల్లాడుతున్నారు. మరి కొన్ని చోట్ల విపరీతంగా వృథా చేస్తున్నారు. అందుకే రోజు రోజుకూ భూగర్భ జలమట్టాలు పడిపో తున్నాయి. అందుకే నీటిని పొదుపుగా వాడి, వృథా కాకుండా మన వంతుగా కృషి చేద్దామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భూగర్భ జల వనరుల శాఖ జిల్లా ప్రజలకు పిలుపునిస్తోంది.. అందులో భాగంగా, మన ఇంట్లో ట్యాప్ లను వాడిన తర్వాత పక్కాగా ఆపేయాలని,అంతే కాదు మనం స్కూలుకు వెళుతున్నప్పుడు ఎక్కడైనా వీధి కుళాయిల నుంచి నీరు వృథాగా పోతుంటే మన వంతు బాధ్యతగా వాటిని కట్టేయాలని, స్కూళ్ళలోనూ నీరు వృథా కాకుండాచూసుకోవాలని సూచిస్తోంది. వాష్ రూముల్లో కుళాయిలు వాడిన తర్వాత వాటిని కచ్చితంగా ఆపేయ్యాలి. మన సైకిళ్లు, అమ్మానాన్న కార్లు, బైక్ లు, స్కూటీలను తరుచుగా నీటితో కడగటంతగ్గించాలనీ, దానికి బదులు తడి వస్త్రంతోతుడుచుకోవాలంటున్నది. దీనివల్ల చాలా నీరు ఆదాఅవుతుందని,ఇల్లు, వాకిళ్లను కడగడం కోసం లీటర్లకు లీటర్లు నీటిని వృథా చేయకుండా, దుస్తులు ఉతికేటప్పుడు, పాత్రలు శుభ్రం చేసేటప్పుడు. ఇలా మన నిత్యజీవితంలో నీటి పొదుపునుపాటించాలంటున్నది. దీనికి అమ్మానాన్న సహకారమూ అవసరం. మరింకేం ఈ రోజు నుంచే జలసంరక్షణ ప్రారంభించేయండి. ఈ విషయాన్ని స్కూళ్లోనూ చెప్పండి. ఉపాధ్యాయులుఅభినందిస్తారు. వారు మరిన్ని సలహాలు, సూచనలు ఇస్తారంటూ అవగాహణ కల్పిస్తోంది.

## నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి

### జిల్లా భూగర్భ జల శాఖ అధికారిణి రేవతి



ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా భూగర్భ జల శాఖ అధికారిని రేవతి మాట్లాడుతూ... జిల్లాలోని ప్రజలు నీటిని జాగ్రత్తగా, అవసరాలకు అనుగుణంగా వాడుకోవాలని సూచించారు. రానున్న వేసవిలో నీటి సమస్యను ఎదుర్కోకుండా ఉండాలంటే నీటిని వృథా కాకుండా చూసుకోవాలన్నారు. ఇళ్లల్లో కులాయిాల లీకేజీలున్నా అశ్రద్ధ చేయకుండా బాగుచేసుకోవాలని ఆమె కోరారు. ప్రతి నీటి బొట్టు వృథా కాకుండా కాపాడుకోవాలని సూచించారు.

## మల్కాజిగిరి కాంగ్రెస్ ఎం.పీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** గెలిపించిన విషయాన్ని గుర్తు చేస్తూ, 2,964 బూత్‌లలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేశారని అభినందించారు. దేశంలోనే అతిపెద్ద లోక్ సభ స్థానం మల్కాజిగిరి అని, ఈ నియోజకవర్గం తనను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందన్నారు. కేసీఆర్ పతనం 2019 మల్కాజిగిరి పార్లమెంట్ నుంచే మొదలైందన్నారు. తెలంగాణ రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినా మల్కాజిగిరిలో పరిధిలో మాత్రం ఆశించిన ఫలితాలు రాలేదని, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం నాలుగు స్థానాలు గెలిచైనా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది అన్నారు. అందుకే, మల్కాజిగిరి లోక్ సభ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాలనీ, అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి లోక్ సభ స్థానంతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ను గెలిపించాలని సూచించారు. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నాయకులు సమన్వయంతో ముందుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. మల్కాజిగిరిలో గెలుపు అభ్యర్థిది కాదనీ తనదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 21) : ఖానాపూర్ మాజీ సర్పంచ్ గండయ్య కుమార్తె వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ యాదవ్, ఓంప్రకాష్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, వేణుగౌడ్, శ్రీకాంత్, మైఖేల్‌రెడ్డిలతో కలిసి ఖానాపూర్ మాజీ సర్పంచ్ గండయ్య ఆయన కుమార్తె వివాహ ఆహ్వానపత్రికను అందజేశారు.

## ఫీజులు చెల్లించటం లేదని చిన్నారులను ఎండలో కూర్చోబెట్టిన ప్రియాంక స్కూల్ యాజమాన్యం





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 21): ఫీజులు చెల్లించలేదని చిన్నారులను ఎర్రటి ఎండలో స్కూల్ వ్యాన్ లోనే కూర్చోబెట్టిన సంఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ప్రియాంక హై స్కూల్ లో గురువారం ఉదయం చోటుచేసుకుంది. తల్లిదండ్రులు చెప్పిన వివరాల ప్రకారం ప్రియాంక హైస్కూల్లో మంచాల, యాచారం ,ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు వచ్చి రోజులాగా విద్యను అభ్యసిస్తారనీ తెలిపారు. అయితే గురువారం ఉదయం స్కూల్ ఫీజు చెల్లించట్లేదనీ 20 మంది విద్యార్థులను స్కూలుకు బహిష్కరించి పాఠశాల ప్రాంగణ సమీపంలో ఎర్రటి ఎండలో స్కూల్ వ్యాన్ లో కూర్చోబెట్టారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియడంతో హుటాహుటిన పాఠశాల సమీపానికి చేరి యాజమాన్యాన్ని నిలదీశారు. పేద పిల్లలపై పాఠశాల యాజమాన్యం ఫీజుల కోసం నిరంతరం వేధించిన విద్యాశాఖ అధికారులపై, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో యాజమాన్యం ఫీజులపై చేస్తున్న వేధింపులను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫీజుల కోసం వేధింపులకు గురిచేస్తున్న యాజమాన్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## గండిపేట్ తహశీల్దార్‌కు వినతిపత్రం అందించిన వట్టినాగులపల్లి గ్రామస్థులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 21) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన గౌని చెరువులో వేసిన రోడ్డు పాత స్మశాన వాటికకు మాత్రమే అని గ్రామస్తులు తెలిపారు. ఈ రోడ్డు విషయాన్ని గండిపేట్ మండల తహశీల్దార్ రాతపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్‌సింగ్, సాయి కిషోర్, రాఘవరెడ్డి, మేకల లక్ష్మణ్‌రెడ్డి, రమేష్‌గౌడ్, కృష్ణ యాదవ్, మొద్దు ధర్మపురి, సుహాస్‌రెడ్డి, కుమారి చంద్రశేఖర్, నరేందర్‌రెడ్డి, పాపాలాల్‌సింగ్, మొద్దు వెంకటేష్, కుమారి, గండయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారంతో ఉడాయించిన ఇద్దరు దొంగల అరెస్ట్

### బంగారం,వెండి ఆభరణాలు స్వాధీనం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్21):కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ,కూలి పని వల్ల వచ్చే డబ్బులు సరిపోక సులువుగా డబ్బులు సంపాదించాలని కూలికి వచ్చే ఆడవారిని టార్గెట్ చేసుకోని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నేరస్తులను అరెస్టు చేశారు పహడి షరీఫ్ పోలీసులు.పహడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం. దినసరి కూలి అయిన అప్పన్నపల్లి లక్ష్మమ్మ 46 సంవత్సరాలు.ఈ నెల 18న శంషాబాద్ లేబర్ అడ్డా దగ్గర పని కోసం ఎదురుచూస్తుండగా,అదే సమయంలో మల్కాపూర్ కు చెందిన భార్యాభర్తలు ఆమెతో కంపెనీలో పని ఉందని చెప్పి, బండి పైన ఎక్కించుకొని తుక్కుగూడకు వచ్చారు. కంపెనీ లోపల స్కానింగ్ ఉంటుంది ఒంటిమీద ఆభరణాలు ఉంటే లోపలికి రానివ్వరు అని, మాయమాటలు చెప్పి ఆమె ఒంటి మీద ఉన్న బంగారు,వెండి ఆభరణాలను తీసుకొని పారిపోయారు.దీనిపై ఫిర్యాదు అందుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు చాకచక్యంగా నేరస్తులను పట్టుకొని బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.నేరస్తులు వనపర్తి జిల్లా మల్కాపూర్ విలేజ్, పసుపుల ఆంజనేయులు 42 సంవత్సరాలు, చటమోని కాంతమ్మ 32 సంవత్సరాలుగా గుర్తించారు.నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

### టిమ్స్ నిర్మాణ పనులు

## వేగవంతంగా పూర్తి చేయండి

**మొదటిపేజీ తరువాయి...** ఉన్న కొత్తపేట టీమ్స్ హాస్పిటల్ పనులను వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు, వైద్య ఆరోగ్య జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి పరిశీలించారు. టీమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్ అండ్ టి ఇంజనీర్స్ వివరించారు. నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు. హాస్పటల్ నిర్మాణ పనుల పురోగతి పై ఆరా తీస్తూ, పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను సెక్రటరీ ఆదేశించారు. ఈ పర్యటనలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ వాణి, గచ్చిబౌలి టీమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ విమల థామస్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రియ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, తహశీల్దార్లు జానకి, విజయలక్ష్మి, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన చల్లా నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 21): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి నీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల అర్బన్ ఫైనాన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా, గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. చల్లా మాట్లాడుతూ...తన పైన నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్ధల మౌనిక శ్రీశైలం, చల్లా శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, విజయ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి, సుభాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్‌ను కలిసిన బీజేఎంసీ నూతన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 21) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాజీ మేయర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం బలనిరూపణ చేపట్టారు. డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, 16 మంది కార్పొరేటర్లు ఏకగ్రీవంగా కార్పొరేటర్ లతా ప్రేమ్‌గౌడ్‌ను కార్పొరేషన్ మేయర్‌గా నూతనంగా ఎన్నుకోనున్నారు. లతా ప్రేమ్‌గౌడ్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా 16 మంది కార్పొరేటర్లతో తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ మేయర్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలకు, కార్పొరేటర్లకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

### సకాలంలో ఇంటి పన్ను చెల్లించి

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి

- పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



ఇంటి పన్నులు స్వీకరిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 21)ःగ్రామ పంచాయతీలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఇంటి యజమానుల నుంచి ఇంటి,నీటి పన్నులను తీసుకుని రశీదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అనుగుణంగా గ్రామంలో మౌలిక వసతులు కల్పించేలా, గ్రామ రెవెన్యూను పెంచుకోవాల్సిన బాధ్యత గ్రామస్థుల మీద ఉందన్నారు. అందరి సహకారంతోనే గ్రామంలోని సమస్యలను పరిష్కరించగలమన్నారు. సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని గ్రామస్థులకు సూచించారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 21)ःపరిగి పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి 37వ బ్రహ్మోత్సవ ముగింపు కార్యక్రమంలో కుల్కచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో ఉత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి ఎస్ ఆంజనేయులు, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, వెంకటయ్య, బచ్చిరెడ్డి, శివానంద్, బాలకృష్ణ, భాను, తదితరులు పాల్గొన్నారు.

## 30న పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 21): ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు సమీపంలో ఈనెల చివరి వారంలో 108 అడుగుల శ్రీ పంచముఖ హనుమాన్ విగ్రహం ప్రతిష్టించనున్నట్లు హరివర అఖండ క్షేత్ర సమితి వ్యవస్థాపకులు శ్రీ సదా వెంకట్ పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం సమీపంలోని శేరిగుడాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్ట చివరి భాగంలో శ్రీ శ్రీ శ్రీ పంచముఖ హనుమాన్ విగ్రహం ప్రతిష్టించనున్నట్లు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్యులు, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, వేద పండితులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ మహోత్సవంలో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న వెంకటగిరి వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 21 )ఆమనగల్లు వెంకటగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆమనగల్లులోని వెంకటేశ్వరుని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఆలయంలో పూజలు చేశారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించే పూజలలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రధాన అర్చకుడు గూడా కృష్ణమాచార్య, భక్తులు బిక్కుమాండ్ల నర్సింహ, గ్రామ యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నార్సింగి కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 21) : తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్‌కుమార్, శ్రీధర్, కృష్ణ, జ్ఞానేశ్వర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్‌గా నియమించడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపినట్లు వెల్లడించారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

▶▶ కుర్మిద్ద గ్రామ పంచాయితీ కార్యదర్శి అనిల్ రెడ్డి ▶▶ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం ▶▶ కుర్మిద్ద యువజ్యోతి యూత్ ఉపాధ్యక్షులు పంది శ్రీను ▶▶ కామినేని హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ▶▶ ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



యాచారం మేజర్ న్యూస్ (మార్చి 21 : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కుర్మిద్ద గ్రామ పంచాయితీ కార్యదర్శి అనిల్ రెడ్డి అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో యువజ్యోతి యూత్ ఉపాధ్యక్షులు పంది శ్రీను ఆధ్వర్యంలో కామినేని హాస్పటల్ నేతృాఎత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కామినేని హాస్పటల్ వైద్యులు సుమారుగా 150 మందికి పైగా బీపీ, షుగర్ టెస్టులు పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రైవేట్ ఆస్పత్తులు ఇబ్బందులు లేకుండా దోపిడీ లేకుండా వైద్యం చేయాలని సూచించారు. తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం పంది శ్రీను మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రైవేట్ హాస్పటల్లకు వెళ్ళలేని వారు ఇలాంటి శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కామినేని హాస్పటల్ వైద్యులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు తమ ఆసుపత్రి వైద్య సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ హాస్పిటల్ యొక్క లక్ష్యం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ జబ్బులతో ఇబ్బందులు పడే పేద ప్రజల దృాఎష్ట్యా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తమ ఆస్పత్రిలో అత్యంత మెరుగైన వైద్య పరికరాలతో కూడిన వైద్య సౌకర్యాలున్నాయని అన్నారు. తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ హాస్పిటల్ ప్రత్యేక కృాఎషి చేస్తుందని చెప్పారు. అన్ని రకాల వైద్య సేవలతో తమ హాస్పిటల్ ముందంజలో ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన పంది శ్రీనుకు గ్రామంలో అభినందనలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పటల్ మార్కెటింగ్ కో-ఆర్డినేటర్ దేవేందర్, వైద్యులు డాక్టర్ కార్తిక్, డాక్టర్ అర్చిస్మా, అంగన్వాడి టీచర్ సుల్తానా బేగం, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ టి. అశోక్, యువజ్యోతి యూత్ సభ్యులు గోపలి మహేందర్, యువనాయకులు మడ్డి సురేష్, నీలం సుధాకర్, పంది ప్రభు, నీలం మధు, గోపలి శివకుమార్, పంది అరవింద్, ఎం.మధు, ఎస్ శ్రీను, తాంద్ర రమేష్, కోటేష్, శ్రీకాంత్, యాదగిరి, రాకేష్, గ్రామస్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కామినేని హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

- శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ - బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు





కొందుర్గు,మేజర్ న్యూస్ ( మార్చి 21) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపేలక్ష్యంగా పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. బుదవారం మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నేతలు మాజీ మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ సయ్యద్ షాదిక్, బిమిడి అశోక్‌రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల నేతలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నేర్చివేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల్లో చల్లా వంశీచంద్‌రెడ్డి ఘన విజయం సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరు ఐకమత్యంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపుకోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి భారీ మేజారిటి కోసం కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. కొందుర్గు మండల కేంద్రంలో రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ కావడం ఖాయం తెలిపారు. షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ దంపతుల పెళ్ళిరోజు సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేతలు కేక్ కట్‌చేసి శాలువ పూలమాలతో మహమ్మద్ ఇబ్రహిమ్, బాబర్‌ఖాన్, తురుపతి రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్ విశాల శ్రావణ్‌రెడ్డి, రఘు,లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# రంజాన్ మాసంలో జోరుగా విదేశీ వస్తువుల విక్రయాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్(మార్చ్ 21):రంజాన్ సమీపిస్తుండడంతో బార్కస్ బజార్ లోని విదేశీ వస్తువుల కొనుగోళ్లు జోరు గా సాగుతున్నాయి.రంజాన్ మాసంలో ఎక్కువ శాతం పేద, మధ్యతరగతి ప్రజలు చార్మినార్ పరిసరాలలో లభించే తక్కువ ధరలకు వస్త్రాలు,ఇతర వస్తు వులను కొనుగోలు చేస్తారు.నగరంలోని వివిధ ప్రాంతాలు,జిల్లా నుంచి వచ్చే వ్యాపారులు బార్కస్ లోని విదేశీ వస్తువులను కొనుగోళ్లకు ఇష్టపడతారు. విదేశాలలో తమ వారు ఎవరు లేకున్నా బార్కస్ కు వచ్చి తమ ఇష్టమైన విదేశీ బట్టలు, చెప్పులు కొనుగోలు చేస్తుం టారు.నిజాం కాలంలో సౌదీ అరేబియా నుంచి కొంతమంది అరబ్ షేక్లను రప్పించి తన సైన్యంలో ఉద్యోగాలు ఇచ్చారు.స్వాత్రంత్యం అనంతరం ఉద్యోగాలు కోల్పోయినవారు సౌదీ అరేబియాకు వెళ్లారు. 1970 దశకంలో ముందు లుంగీలు, అత్తర్లు, చెప్పులు, బుర ఖాలను తెచ్చి విక్రయించేవారు. క్రమేణా వారు సౌదీ అరేబియా నుంచి అత్తర్లు,సెంట్ లు, చీరలు, బురఖాలు, మేకప్ బాక్స్, షాంపు, పౌడర్, ఐరన్ బాక్సులు ఇతరవస్తువులు ఇక్కడ విక్రయిస్తుంటామని వ్యా పారి సాబెర్, అలిపాషాలు తెలిపారు. మహిళల వస్త్రాలు రూ:500 నుంచి రూ:5 వేల వరకు లభిస్తాయని విదేశీ డ్రై ఫ్రూట్స్, తేనె, జైతూన్, పండ్లు, ఖర్జూరపండ్లు వివిధ రకాలవి లభిస్తాయి.రాడా గడియారం రూ:5 వేల నుంచి రూ:50 వేలు,చెప్పులు రూ:300 నుంచి వెయ్యి వరకు లుంగీలు వెయ్యి నుంచి రూ.50 వేల వరకు లభిస్తాయి.విదేశీ కార్పొట్, డిన్నర్ సెట్లు, గృహాలంకరణ విదేశీ వస్తువులు విక్రయిస్తామని మామూ రోజులకన్నా 50 శాతం రంజాన్ మాసంలో విక్రయాలు ఉంటాయన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 21): ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని గురువారం ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, ఆయన సతీమణి మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి, కుమారుడుతో కలిసి సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా మంత్రి సీతక్కను కలిసి దెబ్బడగూడ నుండి శ్రీశైలం జాతీయ రహదారి వరకు రోడ్డు విస్తరణ కోసం కేటాయించాలని కోరినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ కోసం రూ. 2 కోట్ల 40 లక్షలు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు జంగారెడ్డి వివరించారు.

# సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన బడంగ్‌పేట్ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 21): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి దంపతులు గురువారం ఉదయం జూబ్లీహిల్స్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బాలింగని జంగయ్య, పన్నాల రాజేందర్ రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెవెళ్ల ఎం.పిని కలిసిన నాయకులు..



వంణి కొండ, మేజర్ న్యూస్ (మార్చి 21): చెవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని గురు వారం రంగారెడ్డి జిల్లా బ్లాక్ ఎ డివిజన్ కాంగ్రెస్ మహిళా ప్రసిడెంట్ ఇందిర వ్మ, మణికొండ కౌన్సిల్ పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ ఎన్.ప్రభావతి, ఉపాధ్యక్షురాలు సావిత్రి, మంజుల, ఖాజాగుడా డాక్టర్ సదానందం మరియు మణికొండ డాక్టర్ నరేందర్‌లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# శ్రీనివాస్ మృతికి కారణమైన ఆర్ఎంపి డాక్టర్ గఫార్ పైన క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలి

● సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై.మహేందర్ డిమాండ్

● ఆర్ఎంపి డాక్టర్ గఫార్‌పై చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్‌కు వినతిపత్రం అందజేత



డిఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి21)ఃవచ్చి రాని వైద్యం చేసి శ్రీనివాస్ మృతికి కారణమైన ఆర్ఎంపి డాక్టర్ గఫార్ పైన క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై.మహేందర్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన ఆర్ఎంపి డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ....పరిగి పట్టణ కేంద్రంలో యాసిన్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ గఫార్ వద్ద శ్రీనివాస్ అనే యువకుడు చాతిలో నొప్పి అని చెప్పగా వైద్యము చేసి ఎక్కువ మోతాదులో మందు ఇచ్చిన ఐదు నిమిషాలలో యువకుడు  అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందడం జరిగిందన్నారు.ఆర్ఎంపీ డాక్టర్ తన పరిధిని మించి వైద్యం చేయడం వల్లనే శ్రీనివాసు మృతి చెందడం జరిగిందని ఆయన ఆరోపించారు. గతంలో కూడా ఆర్ఎంపి డాక్టర్ గఫార్ వైద్యం వికటించి ఒక మహిళ మృతి చెందడం జరిగిందన్నారు.వరుస మరణాలు సంభవిస్తున్న యధావిధిగా కొనసాగుతున్న యాసీన్ ఫస్ట్‌ఎయిడ్ సెంటర్‌ను సీజ్ చేసి, ప్రజల మరణాలకు కారణమవుతున్న గఫార్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎంల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యత వెలికితీయడానికి టెక్ ఫెస్ట్

## : నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 21) : టెక్ ఫెస్టో విద్యార్థులు వివిధ రంగాలలో విశిష్టమైన ప్రతిభను కనబర్చడం అభినందనీయమని నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి అన్నారు. ఘట్ కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామ పరిధి దివ్యా నగర్ లోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ అటానమస్ క్యాంపస్ లో సస్టైనబిలిటీ క్లైమేట్ చేంజ్ శీర్షికన టెక్ ఫెస్ట్ 2024 రెండు రోజుల కార్యక్రమం ముగింపు సందర్భంగా గురువారం అమెరికా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణవేదులతో కలసి పాల్గొని ఫెస్టో వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలకు పెద్ద పీఠవేసే విధంగా కార్యక్రమం రూపొందించడం జరిగిందని అన్నారు. సౌరశక్తిని ఉపయోగించి రివర్స్ ఆస్మోసిస్లో వర్షపు నీటిని తాగునీటిగా మార్చడం, రోబో రూపకల్పన, సౌరశక్తితో చీకటి పడగానే వెలిగే స్ట్రీట్ లైట్లు, ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్లాంటేషన్, ప్లాస్టిక్ రోడ్లు, ప్లాస్టిక్ వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తికి రూపకల్పన, స్మార్ట్ ఫ్రీడ్జ్, స్మార్ట్ కార్, స్మార్ట్ డస్ట్ బిన్లు, సౌర శక్తి అగ్నిమాపక యంత్రాలు, మట్టి ద్వారా విద్యుత్




ఉత్పత్తి, బిందు సేద్యం, బయోగ్యాస్ ఇలా ఎన్నో ప్రయోగాత్మకం గా నిరూపించారని తెలిపారు. అంతే కాకుండా పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ఐడియా ప్రజెంటేషన్, క్విజ్ తదితర అంశాలలో విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలోని నైపుణ్యతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడుతాయని, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ దివ్య నల్ల, ప్రిన్సిపల్ ఎం.ఎన్.వి. రమేష్, వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్ఐవిపై కచ్చితమైన డాటా సేకరించాలి

## మేడ్చల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి, 21): హెచ్.ఐ.వి సూచికలకు సంబంధించిన కచ్చితమైన డేటాను సేకరించి, రిపోర్టింగ్ చేయాలని సంబంధిత సిబ్బందిని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి.రఘు నాథ స్వామి ఆదేశించారు.గురువారం హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌లో హెచ్.ఐ.వి సూచికల గురించి కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో, రిపోర్టింగ్ సూపర్‌వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లందరికీ జిల్లా  ప్రోగ్రాం ఆఫీసర్,(హెచ్.ఐ.వి) డాక్టర్ : సంధ్యా రాణి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో హెచ్.ఎం. ఐ.ఎస్ పోర్టల్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌లో ప్రత్యేకించి హెచ్.ఐ.వి డేటాను ట్రాక్ చేయడం, నిర్వహించడంపై  అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్: టి. రఘునాథ్ స్వామి మాట్లాడుతూ... హెచ్.ఐ.వి సూచికలకు సంబంధించిన కచ్చితమైన డేటా సేకరించి, రిపోర్టింగ్ చేయాలని సంబందిత సిబ్బందిని ఆదేశించారు.



# ఐఈటిఈ స్టూడెంట్ ఫోరం ఒక ముఖ్యమైన మైలురాయి :నులి నమశ్శివాయ



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 21):
ఎలక్ట్రానిక్స్ రంగంలో ఆవిష్కరణ-) విజ్ఞాన మార్పిడిని పెంపొందించడంలో ఐఈటిఈ స్టూడెంట్ ఫోరం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఐఈటిఈ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ ఇఆర్. నులి నమశ్శివాయ అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో గురువారం ఐఈటిఈ స్టూడెంట్ ఫోరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఇనిస్ట్యూషన్స్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్, ఇంజనీర్స్ ఎలక్ట్రానిక్స్ రంగంలో శ్రేష్టతకు దీప స్తంభంగా నిలవనుందని అన్నారు. విద్యార్థులు నిపుణులు తమ పరిధులను విస్తరించుకోవడానికి వేదికగా ఉంటుందన్నారు. దశాబ్దాల సుదీర్ఘ చరిత్రలో ఐఈటిఈ అకాడమీ- పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడానికి, ప్రతిభ, ఆవిష్కరణలు పెంపొందించడానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఈటిఈ హైదరాబాద్ చాప్టర్ సెక్రటరీ ఏకే. సంగం కర్, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంజనీర్ డీన్ విజయ్ కుమార్, ఈసీఈ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ప్రొఫెసర్ మంగళ గౌరీ, ఐఈటిఈ హైదరాబాద్ చాప్టర్‌కోశాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఏయూ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఆఫ్ లేటరసి అవార్డు అందుకున్న ఉప్పలోజు బ్రహ్మాచారి



డాక్టరేట్ పట్టాను అందుకుంటున్న ఉప్పలోజు బ్రహ్మాచారి..



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 21)ః ఆలూరి కల్చరల్ అండ్ సోషన్ ఆర్గనైజేషన్, ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ అండ్ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖా సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో కవి సమ్మేళనం, సినీ గాన లహరి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు (డ్రాయింగ్) ఉప్పలోజు బ్రహ్మాచారి 'డాక్టర్ ఆఫ్ లేటరసి అవార్డు' గౌరవ డాక్టరెట్‌ను అందుకున్నారు. ఆర్గనైజేషన్ నిర్వహకులు మిల్సన్, కళ్యాణ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మాచారిని షాలువాల, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి ఉప్పలోజు సతీమణి సక్కుబాయి, కుమారుడు ఉప్పలోజు రవిచంద్ర, కుటుంబ సభ్యులు సుభాషిణి, విజయ, స్వీటీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళాకారుడికి 'సూర్య పర్వ్' అవార్డుతో సత్కారం



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 21):
వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన జానపద కళాకారుడు ఆర్.ప్రకాశ్‌ను సూర్య పర్వ్ అవార్డుతో సత్కరించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నుంచి మొదటి సారి సెంట్రల్ కల్చర్ టీం లీడర్‌గా ఎంపికైన ప్రకాశ్‌ను అయోధ్యలో శ్రీ సీతారామ సన్నిధిలో తులసి ఉద్యానవనంలో సూర్య పర్వ్ అవార్డుతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీర్ల మహేందర్‌యాదవ్ సహకారంతో సూర్య పర్వ్ కార్యక్రమంలో దేశంలోని 18 రాష్ట్రాల కళాకారులు ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కళారీ (కర్రసాము) ప్రదర్శనలో రమేశ్ కొడంగల్ బృందం ప్రదర్శనలో పాల్గొనగా మెమోంటోలతో సత్కరించినట్లు తెలిపారు. అయోధ్యలో కొడంగల్ మండలం చిట్లపల్లి గ్రామానికి చెందిన ఆర్.ప్రకాశ్‌కు సూర్య పర్వ్ అవార్డుతో సత్కరించడం పట్ల కొడంగల్ నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలిపారు.

# భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల తరంగ్ -భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంలో రక్తదానం శిబిరం - వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 21): భారత స్వాతంత్ర్య సమరయోధులు, దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యువకిషోరాలు షాహిద్ భగత్ సింగ్ అని ఏర్పుల తరంగ్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఇబ్రహీంపట్నం లోని పాషా నరహరి స్మారక కేంద్రంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల వర్ధంతి వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం నేడు ఉదయం 10గంటలకు ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భగత్ సింగ్ స్ఫూర్తితో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ అందరికీ విద్య, ఉపాధి అవకాశాలకై ఉద్యమి స్తున్నాయన్నారు. పోరాటాల్లోనే కాకుండా సేవాకార్యక్రమాలు నిర్వహించటంలో కూడా ముందుంటామన్నారు. నేడు ఇబ్రహీంపట్నం లోని పాషా నరహరి స్మారక కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం, యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ నిర్మూలనకై రేవు మాసబ్ చెరువు నుంచి తుర్కయాంజాల్ వరకు 2కే రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు, సాయంత్రం ఇబ్రహీంపట్నంలో భారీ కాగడాల ప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ వారోత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బి శంకర్ ,పి జగన్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెనమోని రాఘవేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్, ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ నాయకులు మద్దెల శ్రీకాంత్, స్టాలిన్, వేణు, సుమంత్, పీహెచ్ శివ, జంగయ్య పాల్గొన్నారు.

## 98వ సనాతన వేదాంత జ్ఞాన సభలు

### బాలాపూర్ మండల ఆర్యవైశ్య అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 21): ఈనెల 25, 26, 27వ తేదీన, 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు ప్రారంభం అవుతాయని బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసు గుప్తా తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బాలాపూర్ మండల ఆర్యవైశ్య అధ్యక్షులు తో పాటు పలువురు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ జాతి కుల వర్ణ లింగ బేధం లేకుండా అందరికీ దైవ జ్ఞానాన్ని అందించిన మహా పురుషులు విద్యాసంస్థలు వైద్యాలయాలు గోశాల లు స్థాపించి ప్రజలకు అనేక విధాలుగా సేవలు అందించారని, ఈ నేపథ్యంలో శ్రీ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు ఈ ఏడాది బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ లో ఎస్ పి ఆర్ కన్వెన్షన్ హాల్ ఆర్ సి ఐ రహదారిలో నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాసు గుప్త తెలిపారు. హైదరాబాదు నగరంలోని జిల్లా ఆర్యవైశ్య మహాసభ శ్రీ మలయాళ స్వాముల వారి భక్త బృందంలో సంయుక్త ఆధ్వర్యంలో ఈ సభలు జరుగుతాయని అన్నారు. అనంతరం సరాబు లక్ష్మణ్ గుప్తా మాట్లాడుతూ... నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు హైదరాబాదులో జరుగుతున్నందున తెలంగాణ రాష్ట్రంలోని ఇతర రాష్ట్రాలలోని యావన్మంది భక్తులు వారి వారి బంధుమిత్రులులెల్లరు ఈ కార్యక్రమం గురించి తెలుసుకొని విజయవంతం చేసి, ఈశ్వర అనుగ్రహానికి గురు కృపకు పాత్రులు కావాలని ఎస్. లక్ష్మణ్ గుప్తా కోరారు. ఈ కార్యక్రమంలో తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా,బోపన్న కృష్ణ,ప్రసాద్ గుప్తా,చంద్రశేఖర రావు,అల్లాడీ నాగభూషణ్, దయాకర్ గుప్తా, కొకోల సత్యం గుప్తా,లింగ ప్రకాష్ గుప్తా, చింతల్ ఘాట్ శ్రీరామ్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్ల పెళ్లికి మాజీ సర్పంచ్ చేయూత




ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చి 21 ) మండలంలోని శెట్టి పల్లి గ్రామానికి చెందిన కొమ్ము విష్ణయ్య యాదమ్మ దంపతుల కూతురు వివాహానికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం చేయూత అందించారు. విష్ణయ్య యాదమ్మ కూతురు వివాహానికి రూ. 10016 లను వారికి అందజేసి ఆదుకున్నారు. సర్పంచ్ పదవి బాధ్యతలుచేపట్టిన నాటి నుండి ఆడపడుచుల పెళ్లిళ్లకు.రూ.10116లు అందజేస్తూ నేటి వరకు 81 మంది ఆడపడుచులకు ఆర్థిక సహాయం చేసినట్లు అయిన వెల్లడించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పని చేయాలంటే పదవి కాదు మంచి మనస్సు ఉంటే చాలు అని ప్రజలకు అండగా ఉంటున్న మా ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం కు పలువురు అభినందనలు తెలువుతున్నారు.

## మల్ రెడ్డి రామ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పట్నం జడ్పిటిసి సభ్యులు భూపతిగళ్ళ మహిపాల్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 21): తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా మల్ రెడ్డి రామ్ రెడ్డి ని నియమించిన సందర్భంగా ఇబ్రహీంపట్నం జడ్పీటీసి సభ్యులు భూపతి గళ్ల మహిపాల్ గురువారం మల్ రెడ్డి రామ్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మల్ రెడ్డి రామ్ రెడ్డీ ఎంతో కృషిచేశారని కొనియాడారు. మల్ రెడ్డి రామ్ రెడ్డి చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు మల్ రెడ్డి రామ్ రెడ్డి సేవలు అవసరం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది, నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల యువజన కాంగ్రెస్ నాయకులు మంకాల కరుణాకర్ పాల్గొన్నారు.

## చలివేంద్రాలకు మంచినీటి సరఫరా చేయాలి




మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 21)ః మణికొండ మున్సిపల్‌లోని వీఆర్‌ఫర్ సహయోగ చారిటబుల్ ట్రస్టు వారు ప్రజా సౌకర్యార్థం తలపెట్టిన చలివేంద్రాలను మినరల్ వాటర్ ఎద్దడిని తీవ్రంగా ఎదుర్కొం టున్నామని చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితులలో కొంత మంది ప్రజలు చలివేంద్రం నుండి స్వప్రయోజనాల కోసం నీటిని బాటిల్స్ ద్వారా తీసుకెళ్తున్నారని, వారి ఇంటిలో కూడా వాడుకుంటున్నారని ఇలాంటి చర్యలు సమాజహితంకు గొడ్డలి పెట్టుచర్య అని అన్నారు. మేము చేస్తున్న సేవ కేవలం బాటసారులకు, వాహనదారులకు అని ఇష్టానుసారంగా వాడోద్దని అన్నారు. అంతేకాకుండా ట్రస్టు ఏర్పాటుచేసిన చలివేంద్రాలలో నీటి ఎద్దడిని తట్టుకునే విషయమై వాటర్ వర్క్స్ అధికారులను కలిసి వారి సంస్థ ద్వారా ప్రజల దప్పిక తీర్చే సౌకర్యార్థం చలివేంద్రాలకు మంచినీటి సరఫరా చేయాలని అందుకు సంబందించి జలమండలి అధికారులకు వినతి పత్రం అందజేశారు. అందుకు ప్రతి ఫలంగా తగిన మూల్యం చెల్లించడానికి సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం వేడుకలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 21 )ఆమనగల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గురువారం విఠాయిపల్లి, శంకర్ కొండ తండాలో పోషణ పక్షం వేడుకలు ఘనంగా జరువు కుం టున్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలు వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలని ఆమె కోరారు. అనంతరం పోషక పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు ఆయాలు మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం గర్భిణీలకు శ్రీమంతాలు వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాధమ్మ, జయమ్మ, బుజ్జి, సుజాత, బికినీ గర్భిణీ మహిళలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - యాచారం మండల కేంద్రంలో అప్పారి వెంకట్ స్వామి 23వ వర్ధంతి వేడుకలు - యుటిఎఫ్ మండల అధ్యక్షుడు నరసింహ. ప్రధాన కార్యదర్శి పి అంజయ్య




యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 21): తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు కార్యదర్శి సల్వాల నరసింహ. పిరాటి అంజయ్య డిమాండ్ చేశారు. గురువారం అనంతరం యాచారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్ వ్యవస్థాపకుడు అప్పరి వెంకట్ స్వామి 23వ వర్ధంతి వేడుకలను ఎం ఈ ఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల కోసం ఆయన కృషి మరువలేనిది ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఉద్యోగులకు శాపంగమారిన ను రద్దు చేసి, వునరుద్ధరించాలి, లో పెండింగు ఉన్నా బిల్లులను వెంటనే చెల్లించాలని, అలాగే వెంటనే ప్రభుత్వం 3 ా ల ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , గౌరవాధ్యక్షులు జంగయ్య,జిల్లా కౌన్సిర్ పి మల్లేష్, జిల్లా కన్వీనర్ మండల వెంకటేష్, శీను నాయక్, జోసెఫ్, సరిత, కృష్ణవేణి, అలివేలు, పావని భూజాత , సిబ్బంది మల్లేష్, రమేష్. జగన్నాథం పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 21) : ఓటరుగా నమోదైన ప్రతి ఓటరు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ శశాంక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రానున్న చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల నేపథ్యంలో స్వీప్ పై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఆయుధం అని, ఇప్పటికే ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, 18 సం.లు నిండిన వారు విధిగా ఎపిక్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గానికి చేవెళ్ళ, మహేశ్వరం, రాజేంద్ర నగర్, శేరిలింగంపల్లి, పరిగి, తాండూర్, వికారాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఉంటాయని, అందులో ఎక్కువ నియోజక వర్గాలు అర్బన్ ప్రాంతంలో ఉన్నందున ఓటింగ్ శాతం తక్కువ నమోదు అవుతుందని తెలియజేశారు. ఈ ప్రాంతాలలో ఉన్న కళాశాల విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా స్వీప్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రజలలో చైతన్యం తెచ్చేందుకి 5కె రన్ నిర్వహించాలని, వాల్ పోస్టర్స్ ద్వారా, ప్రచారం చేయాలని అన్నారు. గ్రేటర్ కమ్యూనిటి రెసిడెన్షియల్ అసోసియేషన్ వారితో సమావేశాలు నిర్వహించి ఓటింగ్ శాతం పెంచాలన్నారు. మహిళా సంఘాల ద్వారా, విద్యార్థుల ద్వారా వారి కుటుంబాలలో ఓట్ పై అవగాహన కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, డీఈఓ సుసింధర్ రావు, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీదేవి, సంబంధిత అధికారులు , తదితరులు, పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించాలి

## పోలింగ్ ఎన్నికల అధికారి సూరజ్ కుమార్






కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 21): రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం- 10, మహేశ్వరం అసెంబ్లీ 50 సెక్టార్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. గురువారం కందుకూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి సమస్య ఆత్మక పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, మహేశ్వరం జోన్ ఏసీపీ లక్ష్మీకాంతరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూరజ్ కుమార్ మాట్లాడుతూ.... ప్రతి సెక్టార్ అధికారి తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లను సందర్శించి వాటిలో కనీస సౌకర్యాలు ఉండే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలన్నారు. తమ తమ పరిధిలోని పోలింగ్ స్టేషనుల సమీపంలో ఓటర్లతో మాట్లాడి ఎన్నికల సమయంలో ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. అడిషనల్ డీసీపీ, ఏసీపీలు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో (దుర్బలమైన) సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారులు కే గోపాల్ , మాధవ రెడ్డి, నాయబ్ తాసిల్దార్ శేఖర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి టౌన్ ప్లానింగ్‌లో ఆగని మ(నీ)హమ్మద్ లీలలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కా జిగిరి టౌన్ ప్లానింగ్‌లో మ(నీ)హమ్మద్ లీలలు (ఆగడాలు) రోజురోజుకు మరింతగా పెరిగిపో తున్నాయి. పత్రికల్లో వార్తలు వచ్చిన... నా గూర్చి పై అధికారులకు ఫిర్యాదు చేసిన నన్ను ఎవరు ఏమి చేయలేరు... నాకు డిప్యూటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ అండదండలు మెండుగా ఉన్నాయని టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ మహమ్మద్ మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని మున్సిపల్ ప్లానర్లతో, అక్రమ నిర్మాణదారులతో చెప్పడం స్థానిక ప్రజలను ఆలోచనలకు గురిచేస్తుంది. పత్రికల్లో వార్తలు రాకముందు కన్న ప్రస్తుత తీరు ఇంకా దారుణంగా తయారైందని అక్రమ నిర్మాణదారుల వద్ద మా సార్ పంపిం చారు... లక్ష రూపాయలు ప్యాకేజీ కావాల్సిందే అంటూ యదేచ్ఛగా అడు గుతున్నారని ఓ భవన నిర్మాణ దారుడు మొరపెట్టుకున్నాడు. ఈ భవన నిర్మాణదారుడు వీడియోతో సహా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో మహమూద్ పై ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు.

★మహమ్మద్ లంచం తీసుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో హల్ చల్

అంతా నా ఇష్టం... నన్ను ఎవరు ఏమి చేయలేరు .... అని విర్రవీగుతున్న మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ లో ఒకే ఒక చైన్ మెన్ మహమ్మద్ ఓ అక్రమ నిర్మాణదారుడు వద్ద నుండి లంచం తీసుకుంటున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో హల్ చల్ అవుతున్నాయి. ఈ వీడియోలు డిప్యూటీ సిటీ ప్లానర్ దృష్టికి వెళ్లినా కూడా మహమ్మద్ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరించడం పట్ల ఆంతర్యం ఏమిటో అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ లో చైన్ మెన్ గా ఉన్న మహమ్మద్ కు అదే టౌన్ ప్లానింగ్ లోని పై అధికారులను కొనే స్థాయిలో అక్రమ సంపాదన చేశారా అని టౌన్ ప్లానింగ్ లోనే సిబ్బంది గుసగు సలాడు కుంటున్నారు.

★మామూళ్లతో పై అధికారులను మభ్యపెడుతున్న చైన్ మెన్ మహమ్మద్

అక్రమ సంపాదన ధ్యేయంగా 80 గజాల స్థలంలో కట్టు కుంటున్న ఇళ్లను కూడా వదలకుండా ప్రతి గల్లిని కలియబెడుతూ ఉదయం నుండి సాయంత్రం 7 గంటల వరకు తమదైన శైలిలో అక్రమ నిర్మాణాల వద్ద భారీ మొత్తంలో లంచాలు వసూలు చేస్తున్న మహమ్మద్ లీలలు చెప్పుకుంటూ పోతే పత్రికల్లో వర్ణించలేనివి. ఈ టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ తనకు ఎవరితో ఇబ్బందులు కాకుండా ఉండేందుకు పై అధికారులను మామూలు ఇచ్చి మేనేజ్ చేసుకుంటున్నారని టౌన్ ప్లానింగ్ సిబ్బందే చర్చించుకోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా ఈ మహమ్మద్ పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారో ఆయన ఇచ్చే మామూళ్లకు దండం పెట్టి ఇంకా అక్ర మాలకు ఆజ్యం పోస్తారో మల్కాజ్గిరి ప్రజలు వేచి చూడాల్సిందే?...



కాప్రా, మేజర్ న్యూస్.. తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం నాయకులు నాగిల్లా బాలరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవాళని కోరారు.

## ఇంటీరియర్ డిజైనర్లు, ఆర్కిటెక్ట్‌ల డిజైన్ తాత్వికతని అన్వేషించే బియాండ్ బ్లూప్రింట్స్ పాడ్కాస్ట్ సిరీస్ను ఆవిష్కరించిన డ్యూరోప్లై



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ప్లైవుడ్ సంస్థలలో ప్రీమియం, అత్యంత అనుభవం కలిగిన సంస్థ అయిన డ్యూరోప్లై పాడ్కాస్ట్ సిరీస్ బియాండ్ బ్లూప్రింట్స్ అనే సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇంటీరియర్ డిజైనర్లు, ఆర్కిటెక్ట్ లు తమ ఉన్నతికి, తమ డిజైన్ తాత్వికతకు జీవం పోసే కారకాలకు సంబంధించిన అంశాలను ఇందులో పంచుకుంటారు. డ్యూరోప్లై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్ అఖిలేష్ చిట్లాంగియా ఈ ప్రత్యేకమైన పాడ్కాస్ట్ సిరీస్కి హోస్ట్ గా ఉన్నారు. చాలా మంది భారతీయులు ప్రొఫెషనల్ ఇంటీరియర్ డిజైనర్, ఆర్కిటెక్ట్ డిజైన్ చేసిన ఇళ్లను పొందాలని కోరుకుం టున్నారు. ఈ అంశానికి పెరిగిపోతున్న డిమాండ్ ను ఇది పరిష్కరిస్తుంది. డ్యూరోప్లై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ అఖిలేష్ చిట్లాంగియా మాట్లాడుతూ ప్రతి ఒ క్కరూ తమ వ్యక్తిగత శైలి, ప్రాధాన్యతలను ప్రతిబింబించేలా చక్కగా డిజైన్ చేయబడిన ఇంటిని పొందేందు కు అర్హులని మేం విశ్వసిస్తున్నాం. 'బియాండ్ బ్లూప్రింట్స్'తో, ఇంటీరియర్ డిజైన్, ఆర్కిటెక్చర్ ప్రపంచాన్ని మరింత సులభతరం చేయాలని, అందరికీ అర్థమయ్యేలా, అందుబాటులో ఉండేలా చేయాలని మేం భావి స్తున్నాం అని అన్నారు. పెరుగుతున్న సం పద, పెద్ద గృహాల ట్రెండ్తో, ఎక్కువ మంది భారతీయులు ఇప్పుడు ఆర్కిటెక్ట్, ఇంటీరియర్ డిజైనర్ని నిమగ్నం చేయడానికి ఎంతవరకైనా వెళ్లాలనుకుంటున్నారు. వినూత్నత ఆధారిత కస్టమర్ సెంట్రిక్ కంపెనీగా మేం ప్రజలు అవసరంగా భావించే పరిష్కారాలను అందిస్తున్నాం. 'బియాండ్ బ్లూప్రింట్' అనేది ఈ అవసరాన్ని పరిష్కరించడానికి, ఇంటి డిజైన్ను రూపొందించే సృజనాత్మక మనస్సులోని మాటలను పొందడానికి రూపొందించబడింది.

## ఆయుష్ పాలిక్లినిక్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వెంకటి

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న ఆయుష్ పాలిక్లినిక్ హాస్పిటల్స్, అల్లోపతి క్లినిక్, హాస్పిటల్స్, తప్పని సరిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జీఓ, ఏంఎస్ నంబర్ 64, తేదీ 14-06-2024, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ-సంక్షేమ శాఖ సంచాలకులు జారీ చేసిన సర్కులర్ అర్సీ నంబర్, స్పెషల్/సిఈఏ/డిపిఎచ్ అండ్ ఎఫ్ డబ్ల్యూ/2024, తేదీ 28-02-2024 ప్రకారం ఆయుష్ అనగా ఆయుర్వేద,యోగ,యునాని, సిద్ధ,హోమియో క్లినిక్, పోలీక్లినిక్,హాస్పిటల్స్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి) నుండి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని

డా. వెంకటి తెలిపారు. ఆయుర్వేద,యోగ, యునాని,సిద్ధ,హోమియో వైద్యంలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను తెలంగాణ ప్రభుత్వ (బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్),పాస్ పోర్ట్ ఆఫీస్ వెనుక, సికింద్రాబాద్ నందు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొనడానికి అర్హులు అన్నారు. ఆ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు కలిగి వున్నవారు మాత్రమే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారం లో పేర్కొన్న అన్ని సర్టిఫికెట్లను జతపరిచి, జిల్లావైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, హైదరాబాద్ జిల్లా,పాట్ని సికింద్రాబాద్ నందు దరఖాస్తులు సమర్పించిన యెడల,10 పని రోజులలో ఆయా సెంటర్స్ లకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను జారీ చేస్తామని, తదుపరి జిల్లా అధికారిక వెబ్సైట్.... అను వెబ్సైటు నందు జారీ చేసిన సర్టిఫికెట్లనుప్రదర్శిస్తామని తెలిపారు. అదే విదంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము,హైదరాబాద్ జిల్లా నోటీసు బోర్డులో ఉంచుతామని,ఆయా క్లినిక్స్ , పోలీక్లినిక్ లు,హాస్పిటల్స్ పై ఏమైనా పిర్యాదులు ఉన్నట్లయితే 45 రోజులలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి తెలియపర్చవలెనని, పిర్యాదులు లేనట్టయితే 45 రోజులలో తనిఖీ బృందాలతో తనికీ చేయించి,నివేదిక అందిన తర్వాత పర్మనెంట్ రిజిస్ట్రేషన్ (5 సంవత్సరాలకు ) సర్టిఫికెట్లు జారీ చేస్తామని డా.వెంకటి తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ప్రతి క్లినిక్, పోలీక్లినిక్ ,హాస్పిటల్స్, డయాగ్నొస్టిక్ సెంటర్ అల్లోపతి కానీ ఆయుష్ కానీ తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ చట్ట్రప్రకారం చర్యలు తీసుకుంటామని డా. వెంకటి స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తా.. ఎంపీగా గెలిపించండి

• బిజెపి ఆత్మీయ సమావేశంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



బిజెపిలో చేరిన కోటపల్లి మండల కార్యకర్తలు.

కోటపల్లి,మేజర్‌న్యూస్(మార్చి 21)ః చేవెళ్ల బిజెపి నుండి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజా సమస్యలతో పాటు ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరస్థామని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం బుగ్గాపూర్ గ్రామంలోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో బిజెపి కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్,కాంగ్రెస్ తమ స్వార్థానికి పనిచేస్తాయని.. బిజెపి ఒక్కటే దేశం కోసం పనిచేస్తుందని, మన దేశం అభివృద్ధి చెందాలంటే బిజెపి అధికారంలో ఉండాలన్నారు. అందుకు త్వరలో జరగబోయే ఎంపీ అభ్యర్థిగా చేవెళ్ల నుండి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు ప్రజాధనాన్ని దోచుకుని తమ సొంత స్వలాభాల కోసం పనిచేస్తాయని అందుకే పది సంవత్సరాల పాలన కొనసాగించి ఇప్పుడు జైలుకు వెళుతున్నారని అన్నారు. నిస్వార్థంతో దేశం కోసం,సమాజం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి అని గుర్తించుకోవాలని అన్నారు.

★బిజెపిలో చేరిన ఆయా గ్రామాల యువ కార్యకర్తలు....

గురువారం బుగ్గపూర్ గ్రామంలోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్లో బిజెపి ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన ఆధ్వర్యంలో బుగ్గాపూర్,కొత్తపల్లి, రాంపూర్,జిన్నారం, బార్వాద్, మోతుపల్లి, బార్వాద్ తాండ, కోటపల్లి తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున యువ కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్మికులు.

కోటపల్లి,మేజర్ న్యాస్(మార్చి 21):కోటపల్లి మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో అవస్థలు పడుతున్న కార్మికులు తమ బాధలు వ్యక్తం చేస్తున్నారు.వేతనాలు అందక తమ కుటుంబాన్ని సాగదీయలేక పోతున్నామని, గత కొన్ని రోజుల నుండి వేతనాలు చెల్లించాలంటూ గ్రామపంచాయతీ, మండల అధికారులకు ఎన్నిసార్లు తమ సమస్యను విన్నవించిన పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇబ్బందిగా ఉంది జీతాలు ఇవ్వండి సారు అని అడిగితే అధికారులు దురుసుగా మాట్లాడుతున్నారని వాపోయారు.అనారోగ్య సమస్యలు తలెత్తిన కనీసం ఆసుపత్రికి చూపించుకోవడా నికి డబ్బులు లేవు ఎవరికి అడిగిన మన సమస్యను పరిష్కారం చేయకపోవడంతో విసుగు చెంది గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మనవి పత్రం ఇస్తూ.. కనీసం ఇప్పటికైనా స్పందించి తమ జీవితాలు వెంటనే ఇవ్వాలని కోరారు.పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇచ్చేంతవరకు అండగా ఉంటామని కోటపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ తాండూర్ నియోజకవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇక్బాల్, ప్రేమ్ కుమార్, ఉదయ్ కుమార్, దిలీప్ కుమార్, నసీం, ఇబ్రహీం, వెంకటేశం, సంజీవ్, గ్రామస్తులు తదితరులు హామీ ఇచ్చారు.

# భారతదేశ అభివృద్ధి, రక్షణ మోడీతోనే సాధ్యం

చేవెళ్ల మాజీ ఎంపి, బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి





శంకర్ పల్లి, మేజర్ న్యూస్ : భారతదేశ అభివృాఎద్ధి, దేశ రక్షణ ప్రధాని మోదీతోనే సాధ్యమని చేవెళ్ల మాజీ ఎంపి, బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ గత పదేళ్లుగా దేశంలో చేపడుతున్న అభివృాఎద్ధికి ఆకర్షితులై, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని, శంకర్ పల్లి మండలం, సంకేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లు దేవుని శ్రీనివాస్ రెడ్డి, ఉప్పరి భద్రయ్య సాగర్, కంటెస్టెడ్ సర్పంచ్ సురేష్ సాగర్ ల ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నంలు హాజరయ్యారు. వారితో పాటు సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ రమేష్, మండల అధ్యక్షులు రాములు గౌడ్ గారు, కిసాన్ మోర్చ నాయకులు కృాఎష్ణా రెడ్డి, ఎన్. నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు దేవుని పరమేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు యు. నర్సింహులు, మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్, మండల కార్యదర్శి ఉప్పరి వెంకటేశ్ సాగర్, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు గాయత్రి గారు, బూత్ అధ్యక్షులు మంగలి వెంకటేశ్, బీజేపీ కార్యదర్శి ఎం. వెంకటేష్, శ్రీశైలం, యు. నాగరాజు, ఎం. పరమేశ్, బీజేపీ సంకెపల్లీ కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి, రత్నం తో కలిసి సంకేపల్లి గ్రామంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృాఎద్ధి ప్రధాని మోడీ తోనే సాధ్యమవుతుందని, దేశ ప్రగతిని చూసి నేడు ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోతున్నారు. నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత దేశ ప్రగతి ఎంతో మెరుగు పడిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ మూడవ సారి ప్రధాన మంత్రి అయితే రాబోయే రోజుల్లో దేశం అభివృాఎద్ధి చెందిన దేశాల్లో ప్రపంచంలోనే 3వ స్థానంలో నిలుస్తుందని ఆయన ఘంటాపతంగా చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభివృాఎద్ధి చెందాలంటే అది బీజేపీ తోనే సాధ్యమని ఆయన అన్నారు. తద్వారా నూతనంగా బీజేపీలో చేరిన దేవుని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అభివృాద్ధిని చూసి తాము బీజేపీలో చేరడం జరిగిందని, బీజేపీ పార్టీ బలోపేతానికి తాము నిరంతరం కృాఎషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం బీజేపీ పార్టీలో చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ లు, కావలి వెంకటేష్, పత్తి సాయిలు, సత్యనారాయణ రెడ్డి, ఉప్పరి చిన్నరఘు, మాజీ వార్డు మెంబర్లు, రావిరాల రామయ్య, ఉబగుంట మల్లేష్, ఎం. మల్లేష్, వెన్నెల నర్సింహులు, డి. లక్ష్మయ్య , సీనియర్ నాయకులు తోకల శ్రీనివాస్, ఉప్పరి చంద్రయ్య, ఉప్పరి బాలయ్య, దారం గణేష్, రామకృాఎష్ణ, పత్తి నర్సింహులు, ఎం. సత్యనారాయణ, బందయ్య, బి.శ్రీనివాస్, లక్ష్మయ్య, యు.సాయిలు, యు. శ్రీనివాస్, పాల మల్లేష్, యు. పెంటయ్య, పెద్ద రఘు, ఉప్పరి రాజు, యు.నర్సింహులు, విక్రమ్ రెడ్డి, కె. చిన్న లక్ష్మయ్య, ఇ. నర్సింలు, వడ్ల శ్రీనివాస్, బి. సురేష్, ఉప్పరి మల్లేష్, ఎం. శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వి. రమేష్ , ఇ.కృాఎష్ణ, జి. పరమేష్, రాజు, డి. బాబు, వి. లక్ష్మ ణ్, శ్రీకాంత్, శ్రీకాంత్, నితిన్, ప్రభాకర్, ఎన్. పరమేశ్, ఎన్. అనంత రాములు, అత్తెల్లి మల్లేశ్, వి. శ్రీనివాస్, జె. శివ, డి.అశోక్, కార్యకర్తలు, మహిళలు సుమారు 200 మంది బీజేపీలో చేరారు.

# పెద్దమ్మ తల్లి దీవెనలు ఎప్పుడూ మాపై ఉంటాయి...ఈటెల



శామిర్ పేట,మేజర్ న్యూస్(మార్చి,21):పెద్దమ్మ తల్లి దీవెనలు ఎప్పుడూ మాపై ఉంటాయని,ఆ చల్లని తల్లి కృపతో ప్రతిపక్షాలను మట్టి కరిపిస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.గురువారం తూముకుంట మున్సిపల్ పరిధిలోని ఉప్పరిపల్లి పెద్దమ్మ ఆలయాన్ని సందర్శించి ఈటెల పెద్దమ్మ తల్లి దీవెనలు తీసుకున్నారు.ఆలయం వద్దకు ఈటెల వచ్చిన విషయం తెలిసుకొని పలువురు ఈటెల అభిమానులు, గ్రామస్థులు హాజరయ్యారు.

# నేడు పరిగిలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

• పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 21)ఃపరిగి పట్టణం లోని ఎస్ గార్డెన్ లో నేడు బీఆరేస్ పార్టీ పరిగి నియోజక వర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతా రని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పరిగి నియోజక వర్గ పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆదిత్య నగర్లో బీట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి 21): ఏడవ డివిజన్లోని ఆదిత్య నగర్ లో బీట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని గుర్రం గూడ ఏడవ డివిజన్ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సాయి హోమ్స్ కాలనీలో మంచినీళ్ల పైపులైన్ల పనులను అదేవిధంగా ఆదిత్య నగర్ లో బీట్ రోడ్డు నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... త్వరగా పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని ప్రజలకు తొందరగా అందుబాటులో సౌకర్యం కల్పించాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు తప్పక వాడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రభు హోమ్స్ కాలనీ వాసులు, ఆదిత్య నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌కు పుష్ప గుచ్ఛం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 21): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాగంగారి ప్రీతమ్‌ను కాంగ్రెస్ పార్టీ కొడంగల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము సన్మానించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశం, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.